05ATP13_05ATP13.qxd 14-10-2023 AM 12:05 Page 1



## ఆర్టీసి బస్సు బోల్తా - కండెక్టర్‌కు తీవ్ర గాయాలు



గాయపడ్డ కండెక్టర్ రాజమ్మ

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 13, ప్రభాతవార్త : మండల పరిధిలోని గౌనిపల్లి వద్ద శుక్రవారం సాయంత్రం బస్సు బోల్తా పడిన ఘటనలో కండెక్టర్ రాజమ్మకు తీవ్ర గాయాలయి నట్లు స్థానికులు తెలిపారు. హిందూపురం డిపోకు చెందిన ఏపి ఎస్ఆర్టీసి బస్సు కదిరి నుండి హిందూపురం వెళుతండగా గౌనిపల్లి వద్ద ఎదురుగా వస్తున్న కారుకు సైడ్ ఇవ్వబోయి బస్సు అదుపు తప్పి బోల్తా పడిందన్నారు. ఈ ప్రమా దంలో కండెక్టర్ రాజమ్మ తలకు బలమైన గాయం తగిలి తీవ్ర రక్తస్రావం జరిగిందన్నారు. అలాగే బస్సులో ప్రయాణిస్తున్న కవిత, శేఖర, నంజమ్మ, అమృ తలకు స్వల్ప గాయాలయ్యాయన్నారు. గాయపడ్డ క్షతగాత్రులను 108 వాహనంలో కదిరి ప్రభుత్వ అసుపత్రికి తరలించామన్నారు. రహదారి పనులు జరుగుతుండడంతో రోడ్డుకు ఓవైపు గోతులు తవ్వడంతో బస్సు గోతి లో పడి బోల్తా పడిందని స్థానికులు తెలిపారు. ప్రమాద సంఘటనను తెలుసుకున్న ఎస్సై మల్లికార్జునరెడ్డి సిబ్బందితో వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు.

## ఆర్థిక అక్షరాస్యత గురించి కళాకారులతో అవగాహన సదస్సు



మాట్లాడుతున్న బ్యాంక్ అధికారులు

తనకల్లు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:
మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో గోవిందు వారిపల్లిలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం కళాకారులతో శుక్రవారం బ్యాంక్ మేనేజర్ సైలెందర్ ఫీల్డ్ అసిస్టెట్ త్రినాథ్ బాబు, ఆఫీసర్ సూర్యతేజ, మెసెంజర్ నరసింహుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ సైలెందర్ మాట్లాడుతూ అర్హు లైన వారికి రుణాలు, ఎడ్యుకేషన్ లోన్స్, హౌసింగ్ లోన్స్, పాడి అభివృద్ధి కొరకు రుణాలు మంజూరు చేయబడునని వారు తెలిపారు. అంతే కాకుండా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్‌లో అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇవ్వబడునని, బంగారు ఆభరణాలపై అతి తక్కువ వడ్డీతో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్‌లో డిపాజిట్లు చేసినవారికి వడ్డీ శాతం ఎక్కువగా ఇవ్వబడునని వారు తెలిపారు.

## చంద్రబాబు అరెస్టు నేపథ్యంపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ సంచలన వ్యాఖ్యలు



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త
ప్రధాని నరేంద్ర మోదీకేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కలిసికట్టుగా వ్యూహం రచించి పకడ్బందీగా చంద్రబాబును అరెస్టు చేయించారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ ఎన్నికలు షెడ్యూల్ రావడంతో ప్రజల్లో వ్యతిరేకత గమనించి తెలంగాణ బిజెపి అధ్యక్షులు కిషన్‌రెడ్డి ద్వారా కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో లోకేష్‌కు ఇంటర్వ్యూ ఇప్పించారని ఎద్దేవా చేశారు. 12 రోజులు ఢిల్లీలో ఉన్నప్పటికీ లోకేష్‌కు ఒక్క రోజు కూడా హోం మంత్రి ఇంటర్వ్యూ, ఎందుకు ఇవ్వలేదని సూటిగాప్రశ్నించారు. రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలు గద్దె దిగే వరకు వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర పార్టీలన్నీ ఏకమవుతాయని ప్రకటనలో తెలియజేశారు.

## వృద్ధురాలు మృతి





భౌతికదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి పల్లె

అలివేలమ్మ (ఫైల్‌ఫోటో)

అమడగూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త
మండల కేంద్రానికి చెందిన అలివేలమ్మ (97) అనే వృద్ధురాలు శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. అలివేలమ్మ గత 50 సంవత్సరాలుగా అమడగూరు బస్టాండ్ కూడలిలో హోటల్ నిర్వహిస్తూ పలువురికి తనవంతు సహాయసహకారాలు అందించేవారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అమడగూరుకు చేరుకుని అలివేలమ్మ భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతురాలికి నలుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు వున్నారు. అలివేలమ్మ పలువురికి తనవంతు సహాయసహకారాలు అందిస్తుండడం పట్ల ఆమె మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు కన్నీటిపర్యంతమయ్యారు. పలువురు మృతురాలి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢసానుభూతి తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ముళ్లపొదల తొలగింపు



ముళ్ల పొదలను తొలగిస్తున్న దృశ్యం

అమడగూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త
అమడగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుక ప్రాంతంలో వున్న ముళ్లపొదలను శుక్రవారం ప్రిన్సిపాల్ ప్రభాకర్ జెసిబి సాయంతో తొలగింపచేశారు. ముళ్లపొదలు కళాశాల భవనానికి దగ్గరగా రావడంతో పాటు విద్యుత్ స్తంభాలకు తాకుతుండడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడుతోంది. దీంతో చెట్లను తొలగించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా షానవాజ్



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షాన్‌వాజ్

కదిరి, అక్టోబర్ 13 ప్రభాతవార్త
అఖిల భారత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన షానవాజ్‌ను ఎంపిక చేస్తూ ఆ పార్టీ రాష్ట్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై వ్యక్తమైన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడుతానన్నారు.

## ముంటిమడుగు కేశవరెడ్డిని కలిసి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు



శుభాకాక్షలుతెలియజేస్తున్న దృశ్యం

శింగనమల, అక్టోబర్ 13 ప్రభాతవార్త
తెలుగుదేశం పార్టీ శింగనమల నియోజకవర్గద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డిని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్య నిర్వహకకార్యదర్శి బండి పరశురామ్, జిల్లా బిసి సెల్ అధికార ప్రతినిధి నుంచి పరశురామ్, రైతు విభాగం తిప్పన్న, రైతు కార్యదర్శి అనంత చౌదరి, బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు నారాయణస్వామి, జిల్లా మైనార్టీ కార్యనిర్వహక కార్యదర్శి గౌస్, రంగస్వామి, దండు ప్రకాష్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యం ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్టు, రైజ్ యువర్ హ్యాండ్స్
### సంస్థల ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఈ వ్యర్థాల దినోత్సవ అవగాహన సదస్సు



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త
అక్టోబర్ 14 అంతర్జాతీయ ఇ-వర్థాల దినోత్సవం పురస్కరించుకుని సుబ్రహ్మణ్యం ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు విశ్వనాథ్, రైజ్ యువర్ హ్యాండ్స్ అధ్యక్షులు శ్రీకాంత్ బాబు ఆధ్వర్యంలో అనంతపురం జెఎన్‌టియు కళాశాలలో విద్యార్థులకు ఈ వేస్టేజ్ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా అనంతపురం డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు అనిల్‌కుమార్, ప్రిన్సిపాల్ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ అరుణ, రెక్టర్ విజయ్‌కుమార్, ఎన్‌వైకె ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, సెబ్ డైరెక్టర్ మహేష్‌బాబు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి అవగాహన సదసు ్స కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ఈ వేస్ట్ అంటే పనికిరాని వస్తువులను పనికి వచ్చేటట్లు చేసి వేరే ఒకరికి సహాయం చేయడము, పూర్తిగా పనికిరాని వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం దాని ద్వారా భూమి, ప్రకృతి కాలుష ్యం కాకుండా నివారించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అందులో ప్రతిభ కనబరిచి ఈ వేస్టేజ్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు సంస్థల సర్టిఫికెట్లను అందజేశారు.

## పురుగులమందుతాగి యువకుడు మృతి



మృతి చెందిన మనోహర్

అమడగూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త
మండలంలోని సీతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పోకపుట్ల మనోహర్‌రెడ్డి (32) అనే యువకుడు శుక్రవారం పురుగులమందుతాగి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. మృతుడు బెంగుళూరులో డ్రైవర్‌గా విధులు నిర్వహించేవాడని మృతునికి భార్య, కుమార్తె వున్నారన్నారు. మృతునికి 2 లక్షల రూపాయల అప్పు వుండడంతో వాటితో తోడు తమ్ముడు నవీన్‌కుమార్‌రెడ్డి గత 20 రోజుల కిందట ములకలచెరువు టౌన్‌లో ప్రమాదంలో మృతి చెందాడని దీంతో మనస్థాపానికి గురై పురుగులమందుతాగి ఆత్మహత్య చేసుకున్నా డన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ బలరాం తెలిపారు. నెల రోజుల వ్యవధిలోనే కుటుంబంలో ఇద్దరు మృతి చెందడంతో ఆ గ్రామస్తులు కన్నీటిపర్యంతమయ్యారు.

## జగనన్న కాలనీని పరిశీలించిన కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి



కాలనీని పరిశీలిస్తున్న సాయి ప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిరూరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త
మండలంలోని సజ్జలదిన్నె వద్ద వున్న జగనన్న కాలనీని శుక్రవారం యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పరిశీ లించారు. నవరత్నాల పథకంలో భాగంగా ఇళ్లు లేని అర్హులైన నిరుపేదలకు నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణం పనులను ఆయన పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ఆయన వెంట వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## రాయలచెరువు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష



మాట్లాడుతున్న మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి

యాడికి, అక్టోబర్ 13 ప్రభాతవార్త
మండలంలోని రాయలచ రు వు గ్రామంలోని సచివాలయం ఆవరణలో శుక్రవారం సర్పంచు తలారి అరుణ, తహశీల్దార్ అలెగ్జాండర్ ఆధ్వర్యంలో జగన న్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగం గా హాజరైన 150 మందికి వైద్యు లు, సిబ్బంది వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి హసీనాబేగం, ఇఒపిఆర్‌అండ్‌ఆర్‌డి వెంకటేష్, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, రమేష్‌బాబు, గ్రామ కార్యదర్శి అరుణ్, వైసిపి నాయ కులు నాగేష్, రషీద్, ఉపేంద్రగౌడ్, సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, వాలంటీర్లు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్లు వెంటనే ఆపాలి - సిపిఐ



ట్రాన్స్‌కో ఎఇ రాజారావుకు వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

యాడికి, అక్టోబర్ 13 ప్రభాతవార్త
విద్యుత్ స్మార్ట్ మీటర్లను వెం టనే ఆపాలని సిపిఐ నాయకులు శుక్రవారం ట్రాన్స్‌కో ఎఇ రాజా రావుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ విద్యుత్ ప్రైవేటీకరణను ఆపాలని, విద్యుత్ సంస్కరణలను వెంటనే నిలుపుదల చేయాలని, విద్యుత్ చట్ట సవరణ ఉపసంహరించుకోవాలని, కార్పోరేటీకరణ రద్దు చేయాలని, గృహాలకు వినియోగిస్తున్న విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని, రైతులకు నిర్విరామంగా 9 గంటల విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు, బలరాముడు, బండారు రాఘవ, బాలన్న, సుంకిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి బషీర్‌అహ్మద్, మాయకుంట్ల మోహన్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు మండల విద్యార్థిని ఎంపిక



ఎంపికైన విద్యార్థిని జ్యోత్స్న

యాడికి, అక్టోబర్ 13 ప్రభాతవార్త
మండలంలోని నగరూరు గ్రా మంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వతరగతి చదువుతున్న పి.జ్యోత్స్న అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రధానో పాధ్యాయుడు కుళ్లాయప్ప తెలిపారు. శుక్రవారం అనంతపురం పట్ట ణంలో అండర్-14 ఖోఖో పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థిని రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రధానోపాధ్యాయుడు కుళ్లాయప్ప, ఫిజకల్ డైరెక్టర్ మహ బూబ్‌బాష, ఉపాధ్యాయులు, సిబ్బంది, పలువురు క్రీడాకారులు జ్యోత్స్నను అభినందించారు.

## పెద్దాయనకు నివాళులు



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి సతీమణి, తనయుడు

పుట్లూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త
పుట్లూరు మండల వైసిపి నాయ కులు, పుట్లూరు మాజీ సర్పంచు భూమిరెడ్డి కేశవరెడ్డి మృతదేహానికి పలువురు నాయకులు, కార్యకర్తలు శుక్రవారం నివాళులు అర్పించారు. మంచిమనిషి భూమిరెడ్డి కేశవరెడ్డి మృతి అందరినీ కలిచివేసింది. ఆయన మృతి చెందిన విషయం తెలుసుకున్న మం డల ప్రజలు తండోపతండాలుగా వచ్చి ఆయన మృతదేహానికి నివాళులు అర్పించారు.

## వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు

పుట్లూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త
మండలంలోని అరకటవేముల గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికను పెద్దపప్పూరు మండలం దేవునిఉప్పలపాడు గ్రామానికి చెందిన నాగేష్ అనే వ్యక్తి లైంగిక వేధింపులకు గురిచేస్తుండడంతో బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు.

## రెండు గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం



సమస్యలు తెలుసుకుంటున్న సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిరూరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త
మండలంలోని గదరగట్టు పల్లి, తేళ్లమిట్టపల్లి గ్రామాల్లో శుక్రవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లోని ప్రతి గడపకు వెళుతూ ప్రజ ల యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకున్నారు. వృద్ధులను ఆప్యాయ ంగా పలకరిస్తూ ఫించన్లు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యాడికిలో మేరా మట్టి - మేరా దేశ్ కార్యక్రమం



కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

యాడికి, అక్టోబర్ 13 ప్రభాతవార్త
మండల కేంద్రంలో శుక్రవారం భాజపా మండల అధ్యక్షులు గంగాధర్ ఆధ్వర్యంలో నా భూమి - నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు ఆదేశాల మేరకు మండల బిజెపి ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో సేకరించిన మట్టి కలశాలను ఎంపిడిఒ లక్ష్మినారాయణకు అందచేశారు. బిజెపి మండల అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ అన్ని ప్రాంతాల ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావడం సంతోషంగా వుందన్నారు. సేకరించిన మట్టిని, ధాన్యాన్ని ఢిల్లీలోని అమరవీరుల, సాతంత్ర్య సమరయోధుల స్థూపాల నిర్మాణంలో ఉపయోగించడం జరుగుతుందన్నారు. ప్రధాని నరేంద్రమోడి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలను ఈ విధంగా చైతన్యపరిచి భాగస్వాములు చేయడం ఆనందంగా వుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా ఉపాధ్యక్షులు మద్ది రాజశేఖర్, ఓబిసి మోర్చా అధ్యక్షులు రంగస్వామి, ప్రధాన కార్యదర్శి గుండా కృపాకర్, కార్యదర్శులు రవినాథ్, కంబగిరి, రామకృష్ణ, మారుతిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో జగనన్న ఆరోగ్య సురక్ష



కార్యక్రమానికి హాజరైన ప్రజలు



పౌష్టికాహారం కిట్లను అందచేస్తున్న తహశీల్దార్ సుమతి

యల్లనూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త
మండలంలోని కల్లూరు గ్రామంలోని సచివాలయం ఆవరణలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచు నాగేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార ్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఫిరోజ్‌ఖాన్, ఎంపిడిఒ వీర్రాజు, తహశీల్దార్ సుమతి, ఇఒఆర్‌డి విజయశేఖర్‌నాయుడు ఎఒ రామచంద్రారెడ్డిలు పాల్గొన్నారు. ఇందులో భాగంగా డాక్టర్లు సాయినాగశ్రీ, శివసాయి, లక్ష్మీసంధ్య, పూజితలు హాజరైన 263 మందికి పరీక్షలు నిర్వ హించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి సుప్రియ, ఇతర వైద్యసిబ్బంది, పంచాయతీ కార్యదర్శి చంద్రదీప్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.


## చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదు - సిఐ



సిఐ సుబ్రమణ్యం

యల్లనూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త
మండలంలో ఎవరైనా చట్టా న్ని అతిక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేదిలేదని పుట్లూరు సిఐ సుబ్రమణ్యం పేర్కొన్నారు. శుక్రవారం యల్లనూరు పోలీ సుస్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సిఐ సిబ్బందితో మాట్లాడుతూ గ్రామాల్లో ఏవైనా చిన్న చిన్న సమస్యలు వుంటే ముందే వెళ్లి పరిష్కరించాలని, గ్రూప్ రాజకీయాలు, రౌడియిజం, ఫ్యాక్షన్ కార్యకలాపాలు కొనసాగించేవారిపై అలాగే రౌడీషీటర్లపై నిఘా వుంచా లన్నారు. అందరూ కలిసి మెలిసి వుండేలా చూడాలన్నారు. మట్కా, పేకాట వంటివి నిర్వహించకుండా వుండేలా చూడాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## వివాహ వేడుకకు హాజరైన కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి



వరునితో సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త
తాడిపత్రి పట్టణంలో శుక్రవా రం జరిగిన వివాహ వేడుకకు యువనాయకులు కేతిరెడ్డి సాయి ప్రతాప్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆ యన నూతన వధూవరులకు ప్ర త్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు వున్నారు

## అధికమవుతున్న కేబుల్ వైర్ల చోరీలు - రైతులు బెంబేలు



మోటర్ వద్ద కట్ చేసిన దృశ్యం

పుట్లూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త
మండలంలోని రైతులకు చెందిన విద్యుత్ మోటర్ల కేబుల్ వైర్లు, డ్రిప్ పరికరాలు చోరీలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. మద్దిపల్లి, ఓబులా పురం,, దోసలేడు, కడవకల్లు, పుట్లూరు, తదితర గ్రామాల్లో కేబుల్ వైర్లు, మోటర్లు, డ్రిప్ పరికరాలు అధికంగా చోరీలు జరిగాయి. అప్పట్లో పోలీసులు గ్రామాల్లో నిఘా వుంచి మద్దిపల్లి గ్రామ శివార్లలో నిందితున్ని అదుపులోకి తీసుకుని దాదాపు 10 లక్షల విలువ చేసే మెటీరియల్ రికవరీ చేసి బాధితులకు అందచేశారు. కాగా తిరిగి ఇటీవల మళ్లీ చోరీలు అధికమయ్యా యి. కడవకల్లు, పుట్లూరు గ్రామాల్లో పలువురు రైతులకు చెందిన డ్రిప్, కేబుల్ వైర్లు చోరీలకు గురవడంతో రైతులు బెంబేలు పడుతున్నారు. రైతులు తమ పొలాల వద్ద కాపలాగా వున్నా ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడంతో తమ ప్రాంతంలోని వారే చోరీలకు పాల్పడుతున్నారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## కిడ్స్ కేవ్ స్కూల్‌లో ఘనంగా దసరా వేడుకలు



దుర్గాదేవి అలంకరణలో చిన్నారి



సాంప్రదాయ దుస్తుల్లో నృత్యం చేస్తున్న చిన్నారులు

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త
తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్ మొదటి రోడ్డు, కృష్ణాపురం 4వరోడ్డులోని కిడ్స్ కేవ్ ఇంటర్‌నేషనల్ ప్రీ అండ్ ప్లే స్కూల్‌లో ముందస్తు దసరా వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా చిన్నారులు తమ వేషధారణలతో తల్లిదండ్రులను ఆకట్టుకున్నారు. కిడ్స్ కేవ్ ప్రీ అండ్ ప్లే స్కూల్ యాజమాన్యం సోమల అనితరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల సమాజంలో పిల్లలకు పండుగల పట్ల అవగాహన ఏర్పడుతుందని నేటి బాలలే రేపటి పౌరులన్నారు. ముమ్ముందు ఇలాంటి కార ్యక్రమాలు మరిన్ని ఘనంగా నిర్వహిస్తామన్నారు. తాడిపత్రి పట్టణంలో ఒక గొప్ప విద్యా సంస్థగా ఏర్పడి ముమ్ముందు చిన్నారుల తల్లిదండ్రుల చేత ప్రశంసలు పొందుతామని ఆమె తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్కూల్ టీచర్లు, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

